# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 29 ఏప్రిల్, 2024 | పేజీలు : 04




వివరాలు మెయిన్‌లో...

## దేశం కోసం పాటుపడ్డది ఇందిరమ్మ కుటుంబమే

## ప్రజల గోస, భాష తెలిసిన వాళ్ళను గెలిపించండి

### బడే భాయ్, చోట భాయ్ మాటలు నమ్మి మోసపోకండి



**ప్రజాపక్షం/వేములవాడ :** తెలంగాణ ప్రజల గోస, వారి భాషా, వారి బాధ్యత తెలిసిన వారిని ఎంపీగా గెలిపించాలే తప్పితే గాలి మాటలు చెప్పే వారిని కాదని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ రామారావు స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేములవాడ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరై మాట్లాడారు. హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారకుండా ఉంచే శక్తి,మన అవసరాలు తీరకుండా గోదావరి జలాలను కావేరి, పెన్నా నదిలోకి వెళ్లకుండా అడ్డుకునే శక్తి, 2026 పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో తెలంగాణకు అన్యాయం జరగకుండా ప్రశ్నించే శక్తి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకునే శక్తి, బీజేపీ అరాచకాలను అడ్డుకునే శక్తి గులాబీ కండువాకు మాత్రమే ఉందని అందుకే పార్లమెంట్ లో బి.ఆర్.ఎస్ ఎంపీలు ఉండాలని చించారు. 14 ఎన్నికలకు ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బడే భాయ్ నరేంద్ర మోదీ బీజేపీ సర్కార్ తెలంగాణ విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా, తల్లిని చంపి, బిడ్డను వేరు చేశారనే మాటలు మాట్లాడి మోదీ తెలంగాణ ప్రజలను కించపరిచారని మండిపడ్డారు. జన్ ధన్ ఖాతాలు తెరవండి, ప్రజలందరి ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తానని మోదీ హామీ ఇచ్చారని మరి ఒక్కరి ఖాతాలోనైన డబ్బులు పడ్డాయా అని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అని కష్టాలు రెట్టింపు చేశారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. ఇక చోటే భాయ్ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెక్కి నేడు హామీలు అమలు చేయమంటే ఖజానా ఖాళీగా ఉంది అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, సచివాలయంలో లంకె బిందెలు ఉన్నాయనుకుంటే ఖాళీ కుండలు ఉన్నాయని, జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతా, నరుకుతా, చీరుతా, ప్రేగులు తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని ఒక సీఎం మాట్లాడే మాటలు ఇవేనా అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డివి అన్ని చిల్లర పనులు, ఉద్దేర మాటలని మండిపడ్డారు. గడిచిన ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఎప్పుడూ మాట్లాడిన దేశం కోసం, ధర్మం కోసం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారడని, ఆయన గెలిచిన ఐదేళ్ళలో ఒక్క జిల్లాకు, మండలానికి, గ్రామానికి, మున్సిపాలిటీకి వెళ్ళింది లేదని, ఒక్కరూపాయి తెచ్చి అభివృద్ధి చేసింది లేదని, కనీసం కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలకు ఒక్క రూపాయి తేలేదని, ఏమన్నా అంటే దేశం కోసం ధర్మం కోసం అంటున్నాడని అంటే కేవలం ఓట్ల కోసమేనా దేశం, ధర్మం అంటూ ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ పోటీ పడేది బీజేపీతోనే తప్పితే కాంగ్రెస్ తో కాదని, అసలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరనేది వారి కార్యకర్తలకే తెలియదని, బీజేపీ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా ఎవరో అనామకుడిని తీసుకువచ్చి చివరి రోజు అభ్యర్థిగా ప్రకటించారని, పార్టీ కండువా లేకుండా ఆయన్ను తిప్పాపూర్ బస్టాండ్ వద్ద నిలబెడితే గుర్తు పట్టె పరిస్థితి లేదని కేటీఆర్ అన్నారు. చివరగా కేటీఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పిదాలను మళ్ళీ చేయకండి అంటూ పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్నికలు సమీపిస్తుండటం, గడువు తక్కువ ఉన్నందున పార్టీ శ్రేణులందరూ పట్టణాల్లో, గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బీజేపీ, కాంగ్రెస్ వైఖరిని తెలియజెప్పి, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టాలను వివరించాలని, అదే సమయంలో పార్లమెంట్ లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు ముఖ్యంగా వినోద్ కుమార్ వంటి మేధావులు ఉంటే జరిగే లాభాలను వివరించాలని, ఎవరు ఎలాంటి విభేదాలు పెట్టుకోకుండా అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. అదే క్రమంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే పది న సిరిసిల్లలో పార్టీ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉంటుందని, ఆ కార్యక్రమానికి నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## కమ్యూనిస్టు నేత సామల మల్లేశం మృతి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**భారత కమ్యూనిస్టు పార్టీ సిరిసిల్ల ప్రాంత సీనియర్ నాయకులు సామల మల్లేశం 78 ఆదివారం ఉదయం ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలుగా సిరిసిల్ల ప్రాంతంలో కార్మిక నాయకుడిగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. బీడీ, చేనేత రంగ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేపట్టారు. కడదాకా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా సిరిసిల్ల ప్రజల ఆదరణ పొందారు. మల్లేశంకు భార్య శ్యామల, ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉన్నారు. సామల మల్లేశం మృతి పట్ల పలువురు పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మల్లేశం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు మిర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పలురు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు మల్లేశం మృతదేహానికి ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు. మల్లేశం మృతి కార్మిక వర్గాన్ని తీరనిలోటని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు. వివిధ ప్రజా సంఘాలకు చెందిన నాయకులు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## తెలంగాణ స్టేట్ ఫస్ట్ విద్యార్థినికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/తానూర్ :** ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బోధన్ ఉషోదయ విద్యాసంస్థల విద్యార్థిని కుమారి కదం అంకిత ను ముధోల్ ఎమ్మెల్ శాసన సభ్యులు రామారావు పటేల్ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ముధోల్ నియోజకవర్గ ఉమ్రి గ్రామము,తానూర్ మండలం విద్యార్థిని అయిన అంకిత దత్తహరి పాటిల్ ఇట్టి ఘనత సాధించడం ఆనందంగా ఉందని వెల్లడిస్తూ ఉషోదయ కళాశాల యాజయాన్యాన్ని,విద్యార్థి తల్లితండ్రులను అభినందించారు. చదువుల తల్లి సరస్వతి అమ్మ వారి కృపాకటాక్షముతో మరిన్ని ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని, ఎంఎల్ఏగా కాకా తన సహకారం అన్ని వేళలా ఉంటుందని శుభాభివందనాలు తెలియజేసారు.

## కేరళకు చెందిన ఐదుగురు సైబర్ నేరగాళ్ల అరెస్టు

### ✻ వివరాలు వెల్లడించిన కోరుట్ల సిఐ సురేష్ బాబు.

**ప్రజాపక్షం / కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కేరళకు చెందిన ఐదుగురు వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడిన వారిని అరెస్టు చేసినట్లు కోరుట్ల సిఐ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ కోరుట్ల పట్టణానికి చెందిన బాశెట్టి శంకరయ్య, సారిక వర్మ పేరుతో తోటి మీ యొక్క ఆధార్ కార్డు అక్రమంగా వాడుకున్నందున ముంబైలో మీ మీద కేసు నమోదు అయిందని, మీ ఆధార్ కార్డు మనీలాండరింగ్ కేసులో లింకు అయిందని, దీనిపై విచారణ జరుగుతుందని, ఒక సుప్రీం కోర్టు ఫేక్ నోటీస్ పంపి శంకరయ్యను భయభ్రాంతులకు గురి చేసి మీ యొక్క అకౌంట్ నుండి మా అకౌంట్‌కు పంపితే వాటిని పరిశీలించిన తరువాత మీ యొక్క డబ్బులు తిరిగి పంపిస్తామని చెప్పడం జరిగిందని, ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాలని చెప్పగా, నిజమని నమ్మిన శంకరయ్య నవంబర్ 2023 సంవత్సరంలో వివిధ అకౌంట్లలో మొత్తం 3,23,65,000 రూ.లను పంపించారని, మరోసారి కోటి రూపాయలుపంపిస్తే మీ యొక్క కేసు దర్యాప్తు పూర్తవుతుందని, కేసు దర్యాప్తు పూర్తయిన తరువాత శంకరయ్య అమౌంట్ మొత్తాన్ని తిరిగి పంపిస్తామని సైబర్ నేరగాళ్లు చెప్పడంతో శంకరయ్య మరోసారి కోటి రూపాయలు పంపించారని, మొత్తం 4,23,65,000రూ.లు శంకరయ్య పంపించారని తెలిపారు.



శంకరయ్య లాప్టాప్ స్క్రీన్‌ను షేర్ చేయాలని కోరగా శంకరయ్య లాప్టాప్ స్క్రీన్ షేర్ చేయగా సైబర్ మోసగాళ్లు శంకరయ్య యొక్క లాప్టాప్‌ను యూస్ చేసి శంకరయ్య అకౌంట్‌లో 20 సంవత్సరాల గల షేర్స్ ఉన్నాయని, వాటిని కూడా విత్‌డ్రా చేసి పంపాలని సైబర్ నేరగాళ్లు శంకరయ్యను కోరడం జరిగిందని తెలిపారు. 20 సంవత్సరాల షేర్స్‌తో మీకేం సంబంధం అని శంకరయ్య అడగగా, దానితో సైబర్ నేరగాళ్లు రెస్పాన్స్ ఇవ్వడం ఆపేశారని, సైబర్ మోసగాల్ల చేతిలో మోసపోయానని తెలుసుకున్న శంకరయ్య నవంబర్ 27, 2023 కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. శంకరయ్య తన అకౌంట్‌నుండి మేజర్‌గా ఎనిమిది అకౌంట్లకు తన డబ్బులు పంపించారని, ఆ యొక్క ఎనిమిది అకౌంట్లలో నుండి అందాజ 200 అకౌంట్లకు సైబర్ నేరగాళ్లు ఆ యొక్క డబ్బులు పంపించడం జరిగిందన్నారు. దీనితో సైబర్ నేరగాళ్ల ఆట కట్టించడానికి జగిత్యాల ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఐపిఎస్, సైబర్ క్రైమ్ రంగారెడ్డి డిఎస్పీ ఆధ్వర్యంలో కోరుట్ల సిఐ సురేష బాబు, మేడిపల్లి ఎస్ఐ శ్యాం రాజ్, జగిత్యాల సైబర్ క్రైమ్ వింగ్‌లో పని చేసే కానిస్టేబుల్ మహేష్, మేడిపల్లి కానిస్టేబుల్ చంద్రశేఖర్, కోరుట్ల కానిస్టేబుల్ సంతోష్‌లతో ఒక టీంను ఏర్పాటు చేసి ఈ కేసులో కొంత డబ్బు కేరళ రాష్ట్రంలోని కొంత మంది అకౌంట్లలో జమ అయిందని గుర్తించి ఈ యొక్క టీంను కేరళ పంపించడం జరిగిందని తెలిపారు. కేరళకు చెందిన షౌకత్ అలీ బాసిత్, అజ్మల్, కమ్రుద్దీన్, అక్బర్ సద్దిఖీలను కేరళలలో అరెస్టు చేసి అక్కడి కోర్టు నందు హాజరు పరిచి అక్కడి నుండి స్థానిక కోర్టులో హాజరుపరిచిన అనంతరం కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు. ఇందులో ఇన్వాల్వ్ అయిన ప్రతి ఒక్కరిని గుర్తించి పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఇలాంటి నేరాలే కాకుండా కొత్త కొత్త పద్ధతులతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, కావున ప్రజలందరూ గమనించి తగు జాగ్రత్తలు వహించి ఇట్టి నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

# డా. కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు పరామర్శ

**ప్రజాపక్షం/హుజురాబాద్ :** అమెరికాలో జరిగిన కారు ప్రమాదంలో హుజురాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు ముక్కా కృష్ణమూర్తి యొక్క మనవడు ముక్కా నివేష్(20) మృతి చెందాడు. అంత్యక్రియలు ఆదివారం రోజున జరగగా, విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఎంఎల్‌ఏ కౌశిక్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండలంలోని కలుపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంల్లో ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకుని మహిళలు ఆలయానికి బయలు దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో యువకుల కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు. వర్షాలు బాగా కురిపించి ప్రజల సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాలు నైవేద్యాన్ని సమర్పించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామానికి చెందిన మంకాళి భూమేష్ (40) కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా మండలానికి చెందిన ప్యాసింజర్ ఆటో యూనియన్ సభ్యులు రూ.5200 ఆదివారం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తూడి పెద్దిరాజు, లంక లచ్చయ్య, గుర్రం ఆంజనేయులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అధ్వానాంగా రహదారి



**ప్రజాపక్షం/వాంకిడి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ, ఇతర గ్రామాలకు గ్రామపంచాయతీలకు అనుసంధానంగా ఉన్న రహదారి సగానికి పైగా అద్వానంగా చెడిపోయింది. రాత్రివేళల్లో ఆ దారిగుండా ప్రయాణించేందుకు వాహనదారులు జంకుతున్నారు. అరకొరగా ఉన్న రహదారికి తగిన మరమ్మతులు చేయించాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

# నగదు స్వాధీనం

**ప్రజాపక్షం/దండేపల్లి :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వాహన తనిఖీలలో భాగంగా దండేపల్లి మండలం గూడెం చెక్ పోస్ట్ వద్ద రాయపట్నం నుండి లక్షెట్టిపేటకు వస్తున్న బొలేరో వాహనంలోని ఇద్దరు వ్యక్తుల వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ. 1,30500 లను పట్టుకున్నట్లు దండేపల్లి ఎస్ఐ లింగంపెల్లి భూమేష్, ఎస్ఎస్‌టి స్టాటిక్ సర్విలాన్స్ టీం సభ్యులు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఎస్‌టి టీం ఇంచార్జ్ విజయ్ ప్రసాద్, లక్షెటిపేట ఎఎస్ఐ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పోరేట్లకు ఊడిగం చేస్తుందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అన్నారు. 138వ మేడే వాల్ పోస్టర్ కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామ పరిధిలోని ఫ్లైఓవర్ వద్ద గల సిమెంట్ గోదాం వద్ద ఆయన కార్మికులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునురుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలు 8 గంటల పనదినాలకై కదం తొక్కిన కార్మికులపై పెట్టుబడిదారులు, వారి గుండాలు పోలీసులు జరిపిన తుపాకీ తూటాల్లో ఎందరో నేలకొరిగారన్నారు. వారి రక్తం తడిసి ఎగిరేసిన జెండానే ఎర్రజెండా అని, కార్మికుల రక్తంతో ఆవిర్భవించింది మే డే అని పేర్కొన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పౌర ప్రజాస్వామ్య పాలన అంతమైందని, పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందన్నారు. కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దు చేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లను తెచ్చిందన్నారు. పెన్షన్ చట్టాలను అమలు చేయాలని అన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని, హమాలీ, ఆటో, ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని, భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షలు చెల్లించాలని, 5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులు, కర్షకులు అందరూ మేడే దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో సిమెంట్ గోదాం అధ్యక్షుడు జంగం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడు బాగోతం వీరయ్య, కార్యవర్గ సభ్యులు నన్నవేని కొమురయ్య, నన్నవేణి శ్రీనివాస్, పల్లెర్ల రాములు గౌడ్, నన్నవేణి కొమురయ్య, జక్కుల ఐలయ్య, ఉప్పారపు శ్రీనివాస్, దొంగల శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# గడప గడపకు బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం/గంగాధర :** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలంలోని ప్రతి గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం గంగాధర మండలం గట్టుభూత్కూర్‌లో నిర్వహించిన ఇంటింటికీ బిజెపి కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రజలు మరోసారి కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గతంలో చొప్పదండి నియోజకవర్గం నుంచి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం భారీ మెజార్టీని అందించిన ప్రజలు మరోసారి అదేవిధంగా ఓట్లు వేసి మద్దతు పలకాలన్నారు. జిల్లా నాయకులు ఎట్టెపు కనుకయ్య ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో బండి సంజయ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రావణ్ కుమార్, జిల్లా కోశాధికారి వైద రామానుజం, బిజెపి మండల అధ్యక్షుడు కోల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తూం నారాయణ, మండల ఉపాధ్యక్షులు వొడ్నాల రాజు, కార్యదర్శి బైరి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు సదాల భాస్కర్, జారతి కొండ మహేష్, కవ్వంపల్లి తిరుపతి, శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు కంకణాల రాంగోపాల్‌రెడ్డి, తూము కరుణాకర్, పెరుక మహేష్, పెరుక శంకర్, హర్ష రాజు, ఆడెపు శ్రీనివాస్, మహేష్, శ్రీధర్, అనిల్, నరేష్, చారి తదితరులున్నారు.

# మాదిగ, మాదిగ ఉపకుల్లాల మద్దతు కాంగ్రెస్‌కే



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్ :** కాంగ్రెస్ పార్టీ యువనాయకులు పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకే మా మద్దతు ఉంటుందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట. సునీల్ మాదిగ అన్నారు. ఆదివారం పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాలు గర్వపడేలా ప్రతి నియోజకవర్గంలో మాదిగ భవనాలు వేలాది మందికి ఉపాధి కలిగేలా లేదర్ పార్కు పునర్నిర్మాణం చేస్తామని మాట ఇచ్చిన గడ్డం చెన్నూర్ ఎంఎల్‌వ గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ మద్దతిస్తు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. అంతే కాకుండా తాము గెలిస్తే భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు తీసేస్తామన్న బిజెపి పార్టీని బొందపెట్టాలని ఆయన ఈ సందర్భంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి కలాల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కడారి రమేష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తగరపు సత్తయ్య మాదిగ, జిల్లా నాయకులు తాండ్ర లింగన్న, సుందిళ్ళ సంతోష్, లింగంపెల్లి సుధాకర్, చొప్పదండి రమేష్, సమ్మయ్య, మండల నాయకులు కలమడుగు భూమన్న మాదిగ, సొతరాజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపిస్తాం...

## డీజిల్ ఆటో సంఘ సభ్యులు తీర్మానం..



**ప్రజాపక్షం/మెట్ పల్లి :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి, ని భారీ మెజార్టీ తో గెలిపిస్తామని డీజిల్ ఆటో సంఘ సభ్యులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ డీజిల్ ఆటో సంఘ సభ్యులు తీర్మానం చేసిన కాపీని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆటో సంఘ గౌరవ అధ్యక్షుడు ఎండి షాకీర్ సిద్ధికి వారు తీర్మాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో సంఘం తరపున కుటుంబ సభ్యులతో పాటు ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, భారీ మెజార్టీతో గేల్పించుకోని ఆటో సంఘం సభ్యుల కష్టాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నవాబ్, అడ్వైజర్ జనార్ధన్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థంగా బాడీ ఫ్రీజర్ బహుకరణ



**ప్రజాపక్షం/ధర్మపురి :** తన తల్లి జ్ఞాపకార్థంగా బాడీ ఫ్రీజర్‌ను బహుకరించారు జైన గ్రామానికి చెందిన చెన్నంగుల పోశన్న. గ్రామస్థుల సౌకర్యార్థం తన తల్లి రాజమ్మ జ్ఞాపకార్థంగా ఆదివారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావును బాడీ ఫ్రీజర్‌ను బహుకరించారు. జైనతో పాటు పరిసర ప్రాంతంలో ఎవరైనా మృతి చెందితే మృతదేహాన్ని 24గంటలు బాడీ ఫ్రీజర్‌లో ఉంచడానికి సౌకర్యంగా ఉంటుంది. అందుకు ప్రజలకు ఉపయోగపడే బాడీ ఫ్రీజర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కుడిక్యాల మహేష్, ఎన్నం లక్ష్మారెడ్డి, నాయకులు ఇనుగంటి ప్రేమ్ చందర్ రావు, గాండ్ల బుచ్చన్న, కళ్లెపు మాధవ రెడ్డి, అశోక్ రావు తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మి దేవాలయానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలోని గోదవరి తీరానున్న పురాతన ఆలయమైన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో నిర్వహించనున్న ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం తరుపున పట్టువస్త్రాలు తలంబ్రాలను అందజేశారు. దేవస్థానం ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మేళతాళాల మధ్య తీసుకెళ్లి అమ్మవారి ఆలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వేదపండితులు ముత్యాల శర్మ, ఆలయ అర్చకులు నంబి నర్సింహ మూర్తి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కన్నాపూర్‌లో గడపగడపకు బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు మద్దతుగా ఆదివారం రోజున జగిత్యాల రూరల్ మండల పోలింగ్ బూత్ నెంబర్107 కన్నాపూర్ గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి, పథకాల గురించి వివరించా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు కోరారు. జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా కార్యదర్శి పెద్ద గంగారాం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పొట్టవర్తిని భరత్, పోలింగ్ బూత్ అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు కన్నాపూర్ బిజెపి నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అరవింద్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపిగా రెండోసారి అరవింద్ ధర్మపురి గెలుపొందడం ఖాయమని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రచారరథాన్ని ప్రారంభించారు. దేశంలో నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకాలతో అరవింద్ గెలుపు ఖాయమైందని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి భారీ మెజార్టీతో అరవింద్ గెలుపుకై కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు లవంగ శివ, గడ్డం నర్సారెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు ఎర్ర లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు సోమ అశ్విన్, నాయకులుమనోజ్, రాజేందర్, శ్రీనివాస్, రమేష్, ఎర్రరాజు, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## 600కు పైగా కాలిన తాటి చెట్లు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు విలీన గ్రామాల్లో సుమారు 600కు పైగా తాటి చెట్లు దగ్ధమయ్యాయి. ఆదివారం తెల్లారే వరకు వనం కాలి బూడిదయింది. ప్రమాదవశాత్తు తాటివనం కాలిపోయినట్లుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రచార పర్యటనలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కాలిపోయిన తాటివానంను పరిశీలించారు. గౌడ సంఘం నాయకులు సంఘటనపై కేటీఆర్ కు వివరించారు. ప్రభుత్వం పక్షాన సహాయం అందించడానికి చీరలు తీసుకోవాలని కేటీఆర్ ను కోరారు. తాటివ్వనం కాలిపోయిన నష్టంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతానని కేటీఆర్ వెల్లడించారు ఇన్సూరెన్స్ రావడానికి అవకాశాలను పరిశీలిస్తానని తెలిపారు.

## పరిహారం కోసం మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు విలీన గ్రామాల్లో ఒకచోట తాటి వనం అగ్నికి ఆహుతి కాదా ఇదే గ్రామంలో మరోచోట రియల్ ఎస్టేట్ వ్యాపారులు తాటి చెట్లను నరికివేసిన ఉదంతం వెలుగు చూసింది. ఈ సందర్భంగా ఆదివారం రెండు చోట్ల జరిగిన తాటి చెట్ల నష్టాన్ని రెండింటిని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. దీనిపై గౌడ సంఘానికి నష్టపరిహారం ఇప్పిస్తామని, మంత్రి పున్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి దోషులను శిక్షించి న్యాయం చేస్తానని చెప్పారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రారంభం

ప్రజాపక్షం/ముత్తారం : పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం,తాసిల్దార్ ఆదేశాల మేరకు బీఎల్వోలు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఒడేడు, అడవి శ్రీరాంపూర్, ముత్తారం, కేషన పల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో అదివారం ఇంటింటికి వెళ్లి పోల్ చిట్టీలను పంపిణీ చేశారు.

## ప్రశాంతంగా ఆర్.జె.సి, ఆర్.డి.సి ప్రవేశ పరీక్ష నిర్వహణ

ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మహాత్మ జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్షలను ఆదివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ జూనియర్, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిమిత్తం నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ పరీక్షను పెద్దపల్లి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాలలో నిర్వహించినట్లు, 1263 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు రిజిస్టర్ చేసుకోగా, 1140 మంది విద్యార్థులు ఆదివారం నిర్వహించిన పరీక్షలకు హాజరయ్యారని, 123 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహణకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించిపారదర్శకంగా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

## గోడం నగేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : రాంనాథ్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ మండలం ముఠాపూర్ గ్రామంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ మహిళలను ఇంటింటికి వెళ్లి కలుస్తూ దేశ ప్రధానిగా మూడవ సారి నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని దాని కోసం ఆదిలాబాద్ పార్లమెంటులో బిజెపి అభ్యర్థి గోడం నగేష్ ను మెజార్టీతో గెలిపించి బిజెపిని ఆదరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధిక స్థానాలు గెలుస్తుందని తెలుసుకున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చూసి బిజెపిని అప్రతిష్టపాలు చేయాలని ప్రజల దృష్టిని మళ్లించడానికి అపోలో సృష్టించి తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుంది రాజ్యాంగానికి విరుద్ధంగా మత ప్రాతిపదిక మీద ఇచ్చినటువంటి ముస్లిం రిజర్వేషన్ రద్దుచేసి వాటి స్థానంలో బీసీ,ఎస్సీ,ఎస్టీలకు పంచుతామని బిజెపి చెబితే దాన్ని వక్రీకరించి అసలు రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ప్రజలను తప్పుదారి పట్టించడం జరుగుతున్నది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై కాంగ్రెస్,బిఆర్ఎస్ కు ఎటువంటి ప్రేమ లేదు కేవలం సొంత రాజ్యాంగాలను తీసుకువచ్చి నడిపిస్తామని కుట్ర పన్నుతున్నాయి.రాజ్యాంగాన్ని మార్చి కల్వకుంట్ల రాజ్యాంగాన్ని తీసుకువచ్చి తెలంగాణలో ఇష్టా రాజ్యాంగ పరిపాలించిన ఆయన ఈ రోజు నీతులు చెప్పడం జరుగుతుంతున్నది అలాగే గతంలో కాంగ్రెస్ పార్టీ అనేకమార్లు రాజ్యాంగాన్ని మార్చి తమకు అనుకూలంగా పరిపాలన కొనసాగించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి అటువంటి వాళ్ళు ఈ రోజు బిజెపిని విమర్శింస్తూ అడ్డదారిన ఎంపి స్థానాలు గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయి.కేంద్రలో అధికారంలో లేని కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో లేని బిఆర్ఎస్ ఎన్ని ఎంపీ స్థానాలు గెలిచిన శూన్యం కేవలం మూడోసారి అధికారంలోకి రాబోతున్న బిజెపి అధికస్థానాలు గెలిస్తే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది.తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలి అందుకే ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పి బిజెపిని అధిక మెజార్టీతో గెలిపించి వారికి గుణపాఠం చెప్పాలని నరేంద్ర మోడీకి బహుమానంగా ఆదిలాబాద్ సీటును ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లు యాదవ్, గంగాధర్, శ్రీనివాస్, గంగన్న పాల్గొన్నారు.

## పశువులు, పక్షుల దాహం తీర్చేందుకు సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : పశువులు, పక్షుల దాహం తీర్చేందుకు మనవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం ఉష్ణోగ్రతలో పెరుగుతున్న నేపథ్యంలో మూగజీవాలు చుక్క నీటి కోసం మైళ్ళ దూరం ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోతున్నాయని, పక్షి జాతుల్లో కొన్ని అంతరించిపోవడానికి వేసవి కూడా ఒక కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో పక్షులు పశువుల దాహం తీర్చడానికి మన వంతు సహకారం మనమంతా చేయాలని, మన ఇంటి ప్రాంగణంలో గిన్నెలో నీళ్ల ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల, పక్షుల సంరక్షణకు కావాల్సిన ఆహారం నీళ్ల షెల్టర్ ఇతర వైద్య సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా పశువుల సంక్షేమ సంస్థలు, పశు ప్రేమికులు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరు ఇంటి వద్ద గిన్నెలో నీళ్లు పెట్టడం వల్ల కొంత వారి దాహార్తిని తీర్చగలుగుతామని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## రాజన్న జిల్లాలో 256 మంది యువకులు పట్టివేత



### రోడ్లపై అనవసరంగా తిరుగుతున్నారు

### శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి : జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ, రోడ్లపై మద్యం సేవించే, అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా శనివారం రాత్రి ఆపరేషన్ చబుత్రా పేరుతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు, యువకులు అర్ధరాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లు, ఫుట్ పాత్‌లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బంది లకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో రాష్ డ్రైవింగ్, హారన్లు కొడు తూ, ప్రధాన కూడళ్ల లలో వాహనాలను నిలిపి గుంపులుగా, అనుమానస్పదంగా తిరుగుతున్న 256 మంది యువకులను అదుపులోకి తీసుకొని 81 బైక్స్ లను సీజ్ చేసి కౌన్సెలింగ్ నిర్వహించిన పోలీసులు ఈ నేపథ్యంలో అధికారులు మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవ రూపాల్పడవద్దని,ముఖ్యంగా యువ కులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.అంతే కాకుండా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం ఉన్నదని, తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇకనుండి జిల్లాలో తరచుగా ఆపరేషన్ చబు త్రా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుంది అని అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై అనవసరంగా గుంపులుగా సంచరిస్తూ సామాన్య ప్రజానీకానికి. మహిళల ను ఇబ్బందుల కు, అభద్రత భావానికి గురి చేస్తే వారిపై టౌన్ న్యూసెన్స్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. యువత చట్టవ్యతిరేకమైన పనుల్లో పాల్గొంటే వారి యొక్క మంచి భవిష్యత్‌ను కోల్పోతారు అని సూచించారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలో నిర్వహించే సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఒ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన సదరం సర్టిఫికెట్ పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంలో వైకల్యం పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకుని శిబిరానికి హాజరుకావాలని సూచించారు. ఈ నెల 29న మూగ, చెవిటి, కంటి చూపు, 30న మానసిక వైకల్యం, ఎముకలు, మే 7న కంటి చూపు, 18న మానసిక వైకల్యం, 21న మూగ, చెవిటి, 28న ఎము కలు సంబంధిత శిబిరాలు ఉంటాయని వివరించారు.

## శోభయాత్రను అడ్డుకున్న వారిపై చర్యలు చేపట్టాలి..

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోల్సా గ్రామంలో ఈ నెల 26వ తేదీన బాబాసాహెబ్ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందరాలను జరుపుకుంటూ గ్రామంలో ర్యాలీగా వెళుతూ ఉండగా కొందరు ఆకతాయి మతోన్మాదులు ర్యాలీలో పాల్గొన్న దళిత మహిళలను మాల మాదిగ అని కుల దూషణ చేస్తూ జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ శోభయాత్రను అడ్డుకొని దళిత మహిళల పైన రాళతో దాడి చేయడం జరిగింది.దాడి చేసినటువంటి వారిపైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ఈ కేసును బైంసా డివిజనల్ ఏఎస్పీ విచారణ తొందరగా చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ డిమాండ్ చేయడం జరిగింది.జిల్లా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్,బొడ్డు నరేష్,కార్యదర్శి లింగయ్య,సెపూరి సిద్ధార్థ,డా.సదరం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం...

ప్రజాపక్షం/కుంటాల : మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జుట్టు అశోక్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

ప్రజాపక్షం/కడెం : మండలంలోని కొండుకూర్ గ్రామంలో పోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగ పోచమ్మ బోనాల పండుగ ఉత్సవాలు ఆదివారం మధ్యాహ్నం కన్నుల పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఒక్క ప్రొద్దులతో బోనాలు వండుకొని డప్పుచప్పులు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని మహిళలు,భక్తులు పోచమ్మ తల్లికి బోనాలు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలతో గ్రామంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/వేములవాడ : పట్టణ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 2006 2007 టెన్త్ బ్యాచ్ ఆత్మీయ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తమ్మ సభ అధ్యక్షురాలు నిర్వహించారు. ముందుగా పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరు వారి వారి మధుర జ్ఞాపకాలు, అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎంఈఓ నందగిరి రాజేందర్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు స్నేహితులను కలిస్తే మానసిక ప్రశాంతత కలుగుతుందని పాత స్నేహితులను కలిస్తే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని కాసేపు సరదాగా గడిపితే మానసిక ఆరోగ్యం చాలా మెరుగుపడుతుందని విద్యార్థులు మంచి ప్రయోజకులుగా కావాలని వారు సూచించారు. పూర్వ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, కిషన్, అరుణ, శ్రీనివాస్, ఆనందచారి, వెంకటరమణ, భాస్కర్, మంజుల, రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



ప్రజాపక్షం/మంథని : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటీకారి కిషన్‌జీ కోరారు. ప్రజా సేవ చేయాలనే ఆలోచనతో తన తాత గడ్డం వెంకటస్వామి ఆలోచనలు, ఆశయాలతో ముందుకు వచ్చిన వంశీని ఆశీర్వదించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మంథని నియోజకవర్గ సమస్యలపై సంపూర్ణ అవగాహన కల్గిన కుటుంబం కాకా కుటుంబమని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన వంశీ సేవలు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమన్నారు. యువ నాయకుడిగా అనేక సేవలు అందించారని, ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన వంశీ ప్రజల కష్టాలు, సమస్యలపై స్పందిస్తారని ఆయన అన్నారు. వంశీకృష్ణకు బీసీ వర్గాలు సంపూర్ణ మద్దతుప్రకటించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట డివిజన్ అధ్యక్షుడు రవితేజ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, కుమారస్వామి, బండారి సదానందం, గుంజపడుగు రవి, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌యాదవ్, జిల్లా కార్యదర్శి సురేష్, రవికుమార్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

## ఉచిత అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/ మంచిర్యాల : కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ట్రస్టు ప్రధాన కార్యదర్శి కొక్కిరాల సత్యపాల్ రావు ప్రారంభించారు. మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐబీ చౌరస్తా, బస్టాండ్ ముందు, కూరగాయల మార్కెట్ ఏరియాల్లో ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రటరీ కొక్కిరాల సత్య పాల్ రావు మాట్లాడుతూ వేసవికాలంలో చలివేంద్రాలతో పాటు అంబలి కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టిన మంచిర్యాల ఎంఎల్‌ఏ ప్రేమ్ సాగర్ రావును పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి రుక్మిణి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్... బిజెపి..బిఆర్‌ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

ప్రజాపక్షం/మంథని : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలని పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి బూడిద తిరుపతి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో స్థానికేతరులు నిలబడి ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మాయ చేస్తున్నారని, డబ్బు సంచులు, మద్యంతో ప్రజలను కొనుగోలు చేసి రాజ్యాధికారం చేపట్టే ఆలోచన దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను ప్రజలు చైతన్యవంతులై తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణం పని చేసి చట్టసభల్లో ప్రశ్నించే ప్రజా గొంతుకనై పని చేసేందుకే నిలిచానని, ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

## భూనిర్వసుతులను మోసం చేస్తున్న సింగరేణి యజమాన్యం...

### పట్టించుకోని ప్రభుత్వాలు



ప్రజాపక్షం/రామగిరి : రామగుండం ఆర్జీ 3 ఓసి టు లదనపూర్ భూనిర్వసితుల సమస్యలను సింగరేణి యాజమాన్యంపట్టించుకోవడంలేదని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్ ఆరోపించారు.రామగిరి మండలం లద్దనాపూర్ గ్రామంలో ఆదివారం ఇంటింటా బిజెపి ప్రచారంలో భాగంగా భూ నిర్వాసితులు బిజెపి నాయకులకు అనేక సమస్యలనువెల్లడించారు. ఓసిపి 2 విస్తరణలో భాగంగా లద్నాపూర్ రచ్చపల్లి గ్రామాలకు సంబంధించిన వారికి బిట్టుపల్లిలో మంతిని మండలం ప్రభుత్వ భూమిని రచ్చపల్లి గ్రామానికి 577 పట్టాలు ఇవ్వగా లదనపూర్ గ్రామానికి చెందిన 157 పట్టాలు ఇవ్వడం జరిగింది. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యాయని మీరు ఖాళీ చేసి అక్కడికి వెళ్లి ఇల్లు కట్టుకోవాలని నష్టపరిహారాన్ని చెల్లించామని సింగరేణి అధికారులునిర్వాసితులకుచెప్పారు. కొందరు వారి కుటుంబ సభ్యులలో పెళ్లి ఉన్నదని అప్పులు ఉన్నాయని వీరిచ్చిన ప్రభుత్వ పట్టా భూమిని అమ్ముకొని మా సమస్యలు తీర్చుకుందామని అనుకొని కొన్నవారికి రిజిస్ట్రేషన్ చేద్దామని మంతిని రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్తే ఇది ప్రభుత్వ భూమి అసైన్మెంట్ ల్యాండ్ దీని రిజిస్ట్రేషన్ చేయరాదని వారు చెప్పదంతో సింగరేణి యాజమాన్యం మమ్మల్ని మోసం చేసిందని భూనిర్వాసితులుఆరోపించారు లదనాపూర్ గ్రామానికి చెందిన కొందరికి పన్నూరు రత్నాపూర్ గ్రామపంచాయతీలో భూములు ఇస్తే పట్టాలు ఇచ్చిన తర్వాత వారికి రిజిస్ట్రేషన్ అవుతుంది మాకు ఎందుకు రిజిస్ట్రేషన్ అవ్వడం లేదు ఇది ఎక్కడి న్యాయం అని వాళ్ళు అధికారులని అడుగుతే సింగరేణి కొని ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇచ్చింది కనుక అది రిజిస్ట్రేషన్ అవుతది కానీ ఇది ప్రభుత్వ భూమి ఇది అలా కాదు అధికారుల చుట్టూ తిరుగుతే వాళ్లను పట్టించుకునే నాయకులే లేరు అని వారు బిజెపి నాయకుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు మోలుమురి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు కేవలం ఓట్లకోసమే తప్ప వీరి సమస్యలు పట్టించుకోవడంలేదని సింగరేణి యాజమాన్యం భూనిర్వాసితులని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతుందని సింగరేణి యాజమాన్యానికి ఈ రెండు పార్టీ నాయకులు సింగరేణి యాజమాన్యానికి తొత్తుగా మారారాణి అన్నారు. సింగరేణి భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు లేవు ఉపాధి లేదు కనీసం ఉపాధి హామీ పథకాన్ని కూడా ఇక్కడ అమలు లేకుండా చూస్తున్నారని మరి ఇక్కడి నాయకులు కేవలం ఓట్లకోసమేవీళ్ళనివాడుకుంటున్నారు తప్ప వీరి సమస్యలు వారికి కనిపించడం లేదా అని అన్నారు. సింగరేణి భూనిర్వాసితుల సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ మరియు కరీంనగర్ జిల్లా రిజిస్టర్ ఆఫీసర్ రిజిస్టర్ డిఐజి దృష్టికి మరియు మంతిని ఆర్డిఓ దృష్టికి సింగరేణిసిఎండి ఆర్జి శ్రీ జి ఎం దృష్టికి తీసుకువెళ్లి వీరి సమస్యలు పరిష్కారం అయ్యేలాగా భారతీయ జనతా పార్టీ కార్యచరణ రూపొందిస్తుందని భూ నిర్వాసితులకు అండగా ఉంటుందని అని అన్నారు. వీరికి ఉపాధి హామీ అమలు అయ్యేలాగా మరియు ఓబి కంపెనీలో ఉపాధి దొరికేలాగా వీరి పట్టాలు రిజిస్ట్రేషన్ అయ్యేలాగా భారతీయ జనతా పార్టీ వీరి సమస్యల పట్ల ఆందోళన కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు. భూ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేకపోతే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ మంతిని ఆర్డిఓ ఆఫీస్ ఆర్జి శ్రీ జిఎం ఆఫీస్ లదనాపూర్ గ్రామ ప్రజలతోముట్టడిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్, దొంతుల సురేష్, కన్నూరి మోహన్, మైదాము మహేష్, చిప్ప అనిల్, శ్రీనివాస్ తోపాటు అధిక సంఖ్యలో భూనిర్వసితులు ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకోండి



ప్రజాపక్షం /రామగిరి : ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మంచి పాలకులను ఎన్నుకోవడానికి ఓటే మనకు వజ్రాయుధమని తెలంగాణ సాంస్కృతి సారథిఆధ్వర్యంలో ఓటు హక్కుపై కళాజాతప్రదర్శననిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఆదివారం ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కునువినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామరాజనర్సు,కొండ వెంకన్నగౌడ్, బుర్ర శంకర్ గౌడ్ సలెంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్ ,జిన్న రమ, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి బియ్యం అందజేత



ప్రజాపక్షం /రామగిరి : పెద్దపల్లి జిల్లాకమన్పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని బుర్ర కాయల పల్లెలో పేద కుటుంబానికి చెందిన కందుల చంద్రయ్య,అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు.మృతి చెందిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ మండలంఎంపీటీసీలఫోరంఅధ్యక్షుడుబోనాలవెంకటస్వామి పటేల్ తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25కేజీల బియ్యం అందజేసి చంద్రయ్య మృతి పట్ల ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా ఉండడమే సుందర ఫౌండేషన్ లక్ష్యమని ఇంకెవరైనా నిరుపేదలు ఆపదలో ఉన్నట్లయితే సుందరం ఫౌండేషన్ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఆ కుటుంబానికి అండగా ఉంటామని సుందర ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబెర్ జంగపల్లి లక్ష్మన్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, సజ్జనపు చంద్రం, కామ సంతోష్, మాటేటి శ్రీనివాస్, వెంకటేష్, మంచు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటా ప్రచారం



ప్రజాపక్షం/రామగిరి : రామగిరి మండలం లద్నపూర్ గ్రామంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపిపార్టీఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఢిల్లీలో ప్రధాని మోడీ పెద్దపల్లిలో ఎంపీగా గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధికా మెజారిటీతో గెలిపించాలని బిజెపి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఇంటికి ప్రచారంలో భాగంగా రామగిరి మండల బిజెపి పార్టీఅధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించడంతో పాటురాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలు సంక్షేమం ప్రజలనమ్మకాన్నినిలబెట్టుకున్న నాయకుడని 400 సీట్లలో మళ్లీ కేంద్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్ దొంతుల సురేష్ ,చిప్ప అనిల్, కన్నూరు మోహన్, మైదాం మహేష్, ఆర్ శ్రీనివాస్, పవన్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి


ప్రజాపక్షం/రామగిరి : రామగిరి కమాన్ పూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం రోజున రామగిరి మండలం పన్నూర్ సత్య AC ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 04:00 గంటలకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ ముఖ్య కార్యకర్తలసమావేశాన్ని విజయవంతం చేయాలని కమన్పూర్, రామగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు, రోడ్డ బాబు, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా దుద్దిల్ల శ్రీనుబాబు హాజరుకానున్నారని కావున రెండు మండలాల ఎంపీటీసీ లు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ , ఐఎన్టియుసి, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయలని కోరారు.

వార్తకు ఫోటో ఉంది

## పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారిగా రత్నం రమేష్

ప్రజాపక్షం/కరీంనగర్ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కొత్తగూడెంలో ఈ నెల 27న జరిగింది. ఈ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో రాష్ట్ర కోశాధికారిగా రత్నం రమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలో చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ కొత్తూరి లింగమ్మ, మాజీ ఉపసర్పంచ్ కొత్తకొండ కొమురయ్య, మాజీ వార్డు మెంబర్ అంతగిరి అంజయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ గజ్జల గణపతి, సింగిల్ విండో డైరెక్టర్ గోపగోని మల్లేశం, కొత్తూరు రాజేందర్, మావురం లక్ష్మారెడ్డి, బండారం మధుసూదన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, సుద్దాల హరీష్, మల్లయ్య, మల్లేశం, చంద్రయ్య, అజయ్, రవీందర్ తదితరులున్నారు.